

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 28 జూలై 2025

పేజీలు 8




## గుంజన రక్షణ రైల్వేకోడూరుకు వరం

-ఏళ్ల తరబడి సమస్యకు పరిష్కారం,,,


-కూటమి ప్రభుత్వానికి రైల్వే కోడూరు ప్రజల తరపున ధన్యవాదాలు

-మంత్రి నిమ్మలకు ధన్యవాదాలు తెలియజేసిన పంతగాని నరసింహ ప్రసాద్

2లో



# దోస్త్ మేరా దోస్త్




- పచ్చని తోటలో బులుగు పూలు
- టిడిపి మీటింగ్ లో వైసీపీ ఏజెంట్లు
- వైసీపీ వారి ద్వారానే టిడిపి నాయకులపై ఫిర్యాదులు,,,
- మనిషి ఇక్కడ ప్రాణం అక్కడ,,
- సీనియారిటీ పేర్లతో కొంప కొల్లేరు చేస్తున్నారా,,
- బడాయి బాబుల చర్యలతో పార్టీకి తీవ్ర నష్టం అంటున్న తెలుగు తమ్ముళ్లు,,,
- టిడిపి పతనమే లక్ష్యంగా దోస్త్ మేరా దోస్త్,,

శత్రువులతో అయినా పోరాడవచ్చు కానీ ఇంట్లో శత్రువులను ఈశ్వరుడు కూడా జయించలేడు అని పెద్దలు ఊరికే అనలేదు. రాజంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే ఇది నిజమే అనిపిస్తుంది. కొందరు సీనియారిటీ పేరుతో పెత్తనం చేస్తూ వైసీపీ నాయకులు కార్యకర్తలతో దోస్త్ మేరా దోస్త్ అంటూ చేట్టాపట్టాలేసుకుని తిరుగుతూ బయటకు మాత్రం రక్తం కోస్తే పసుపుగా ఉంటుందని బిల్డప్పులు మిగతా 2లో



# ప్రజల చెంతకే మీ ప్రభుత్వం

- సమస్య ఏదైనా పరిష్కారం బాధ్యత మాదే

- రాజంపేట టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆదివారం రాజంపేట నియోజకవర్గ రూరల్ పరిధిలోని మందరం గ్రామపంచాయతీ రాచపల్లినందు ఇంటింటికి సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుగారు. చమర్తి మాట్లాడుతూ మీ చెంతకే మీ ప్రభుత్వం వస్తుందని మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా మీ సమస్యను పరిష్కరించడం మా బాధ్యతగా ప్రభుత్వం గ్రామాలలోకి నాయకులను పంపిస్తుందని, కావున సమస్యల పరిష్కారం కోసం మేము చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని, భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పథకాలకు కేంద్ర బిందువుగా కూటమి మిగతా 2లో

## పీలేరు పంచాయతీ జాగాలో
# అక్రమ నిర్మాణాలు

**పీలేరు, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పీలేరు పట్టణ పంచాయతీకి చెందిన జాగాలో 32 అక్రమ నిర్మాణాలు జరిగాయి. పీలేరు గ్రామం సర్వేనెంబర్ 135లో విస్తీర్ణం 1. 75 సెంట్లు భూమి 1950 కు మునుపు ప్రభుత్వ భూమిగా ఉండేది అప్పట్లో ఆ భూమి మొత్తం గుట్టలు పుట్టలుగా ఉండేటివి. బ్రిటిష్ కాలం లోనే పీలేరును పంచాయతీగా చేశారు. గాంధీ వీధిలో బాడుగ ఇంటిలో కార్యాలయం ఉండేది. 1958లో కోటపల్లికు చెందిన ప్రముఖన్యాయవాది మాజీ శాసన సభ్యుడు స్వర్గీయ జీవి చంద్రశేఖర్ రెడ్డి మిగతా 2లో



# భక్తులతో కిటకిటలాడిన నల్ల గంగమ్మ ఆలయం



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు అనంతరం భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు మండల వాసులే కాకుండా ఇతర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడే ఆలయానికి వచ్చిన భక్తులకు ఈవో కొండారెడ్డి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# చెరువులు కాలవలను కాపాడండి

**-మంత్రి నిమ్మలకు నారాయణరెడ్డి వినతి**



**పెనగలూరు, మేజర్ న్యూస్** రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ధ్వంసమైన, ఆక్రమణకు గురైన చెరువులను కాలువలను కాపాడి రైతులకు న్యాయం చేయాలని పెనగలూరు టిడిపి మండల అధ్యక్షులు నారాయణరెడ్డి నియోజకవర్గ నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆదివారం రైల్వే కోడూరు పర్యటనకు వచ్చిన ఆయనను కలిసి పెనగలూరు మండలంలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగడూరు మండలంలో భారీగా చెరువులు కబ్జాకు గురయ్యాయని, మరికొన్ని పిచ్చి మొక్కలు ఏర్పడి అడవిని తలపిస్తున్నాయని, ఇక ఉన్న కాలువలను ఆక్రమణదారుల చేతుల్లో ఎప్పుడో రూపు రేఖలు కోల్పోయాయని ఆయన తెలియజేశారు. చెరువులు, కుంటలు, కాలువలు ఆక్రమణ పై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, ఇప్పటికే అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన సందర్భంలో అనేక చెరువులు కుంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, దీనికి తోడు ఇదే అతనుగా చెరువులను ఆక్రమించి కబ్జాదారులు కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆయన తెలియజేశారు. పెనగలూరు మండల ప్రజల భవిష్యత్తు కోసం చెరువులు, కుంటలు, కాలువలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా సాగునీటి వనరులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# పీలేరు పంచాయతీ జాగాలో అక్రమ నిర్మాణాలు



**(మొదటి పేజీ తరువాయి)**మూడవ సర్పంచిగా ఉన్నారు. ఆయన పరిపాలన కాలంలో అప్పటి జిల్లా కలెక్టర్ ను సంప్రదించి గ్రామపంచాయతీ పేరుతో పట్టా తిప్పించారు. కొంత జాగాను చదును చేయించి సిబ్బందికి తగ్గట్టు రెండు రూములను కట్టించారు. ఆ తరువాత వచ్చిన పాలకులు పంచాయితీ ఆర్థిక పరిస్థితిని బట్టి ఆ స్థలాన్ని అభివృద్ధి చేశారు. 1.75 సెంట్ల జాగాను చుట్టూ ప్రహరీ గోడ కట్టని కారణంగా పాలకవర్గాలు వారి వారి సొంత వ్యాపారాలు పనులు చేసుకోవడంతో అక్రమ నిర్మాణాలు జోరుగా జరిగాయి. నిర్మాణాలు జరుగుతున్నప్పటికీని పాలకవర్గం పట్టించుకోలేదు. ఈ జాగాలో శాసనసభ్యుడు ,ఎంపీ చొరువతో హెడ్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణానికి జాగాను పంచాయతీ వారి వద్ద నుండి తీసుకొని నిర్మాణం చేశారు. దీనితోపాటు గ్రంథాలయం ని కూడా ఇదే జాగాలో నిర్మించారు.ప్రస్తుతం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో కార్యకలాపాలు జరుగుచున్నాయి. ఇంటి నిర్మాణాలపై ఎవరు పట్టించుకోలేదు. అక్రమంగా నిర్మించుకున్న రూములను వ్యాపారస్తులు వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. దీనికి తోడు పంచాయతీ వారే అక్రమంగా కట్టిన రూములకు ఇంటి పన్నులు కూడా వసూలు చేస్తున్నారు. కరెంటు మీటర్ తీసుకోనుటకు ఎన్ఓసి కూడా ఇచ్చారు. పంచాయతీ వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి స్థలం చాలక ఇబ్బందులు గురవుతున్నారు. పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న మీసేవ భవనం మాత్రం పంచాయతీ వారు కట్టించి దానికి బాడుగులు వసూలు చేస్తున్నారు. పట్టణ జనాభాతో పాటు భవనాలు కూడా పెరిగాయి. ప్రస్తుత జనాభా 70 వేలకు చేరింది. 10 సంవత్సరాలకు మునుపే పీలేరు మున్సిపాలిటీ హోదా సంపాదించుకుంది. శాసనసభ్యులు పట్టించుకోకపోవడంతో అది పంచాయతీ గానే మిగిలిపోయింది. జిల్లాలో మేజర్ పంచాయతీలైన నగిరి పలమనేరు బి కొత్తకోట ను మున్సిపాలిటీగా చేశారు . ప్రస్తుత శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మున్సిపాలిటీగా చేయుటకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇక పీలేరులో పంచాయతీ ఎన్నికలు ఉండవు. మున్సిపాలిటీ ఎన్నికలు మాత్రమే ఉంటాయని ఆరు నెలలకు మునుపు ఒక బహిరంగ సమావేశంలో తెలిపారు. పీలేరు మున్సిపాలిటీ అయితే భవన నిర్మాణాలకు జాగా కొరత ఉంటుంది. ప్రస్తుత పాలకవర్గంతో పాటు శాసనసభ్యుడు చొరవ తీసుకొని సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను పడగొట్టి ప్రభుత్వ భూమి చుట్టూ ప్రహరీ గోడ కట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# ప్రజల చెంతకే మీ ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వం నిలుస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బనర్సయ్య నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు, అత్తిరాల దేవస్థానం మాజీ చైర్మన్ శంకర్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్, బూత్ కన్వీనర్ రాంప్రసాద్, ముప్పాల శంకర్రాజు, సురేష్ రాజు, రమణ, పూల బాలాజీ, పరశురాం నాయుడు, పలువురు టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# గుంజన రక్షణ రైల్వేకోడూరుకు వరం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గుంజన ఏరు రక్షణ రైల్వే కోడూరు కు వరం లాంటిదని, ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు ఓటమి ప్రభుత్వం పరిష్కారం చూపడం చాలా ఆనందంగా ఉందని, రైల్వే కోడూరు ప్రజల తరఫున తాను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. ఆదివారం రైల్వే కోడూరు నియోజవర్గానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటన సందర్భంగా గుంజల నది రక్షణ రైల్వే కోడూరుకు ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు గుంజన ఏరు పరివాహక ప్రాంతాలకు రక్షణ గోడ మంజూరు జీవో ని ప్రజల ముందు ఉంచిన మంత్రి నిమ్మల చొరవకు ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైనప్పటికీ నాయకుల అనైక్యతతో పనులు ప్రారంభించలేని దుస్థితి విచారకరమని, కూటమి ప్రభుత్వం రాగానే నదీ పరివాహక ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టు వదలకుండా అనేక అడ్డంకులు ఎదురైనప్పటికీ మంత్రి నిమ్మల



చొరవతో తిరిగి ఆ పనిని సాధించుకున్నామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నామని ప్రజలకు తెలియజేస్తూ వారి సమక్షంలో మంత్రి నిమ్మల కి అభినందనలు తెలియజేశారు. మాట ఇస్తే తిరిగి నిలబెట్టుకుంటేనే భవిష్యత్తులో రైల్వే కోడూరు ప్రజల మనసుల్లో కూటమి ప్రభుత్వంపై విశ్వాసం ఉంటుందని, ప్రస్తుతం గుంజన యేరు రక్షణ కూడా హామీని నెరవేర్చుకున్న కూటమి ప్రభుత్వానికి రైల్వే కోడూరు ప్రజలతోపాటు ఇక్కడ నాయకులు కూడా రుణపడి ఉండాలని ఆయన తెలియజేశారు.

# దోస్త్ మేరా దోస్త్

**(మొదటి పేజీ తరువాయి) ఇస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేరుగా చెప్పాలంటే పసుపు తోటలో బులుగు పూలు పూయించేందుకు పాపం కూర్చున్న కొమ్మనే నరుక్కునేందుకు కూడా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సిద్ధమయ్యారని గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయిన రాజంపేటలో మాత్రం కూటమి నాయకులకు వైకాపా నాయకులతో ఉన్న సాన్నిహిత్యం వదులుకోవాలంటే మనసు రానట్లుంది. ఎందుకంటే ఏకంగా టిడిపి సమన్వయ కమిటీ సమావేశాలకు, బడా నాయకుల అంతర్గత సమావేశాలకు టిడిపి నాయకులతోపాటు వైసీపీ పార్టీలో ఏజెంట్ లుగా పనిచేసిన వారిని కూడా తీసుకువెళ్లి వారి ద్వారా టిడిపి నాయకుల పై ఫిర్యాదులు చేయించడం చూస్తుంటే మరి సీనియార్టీ పార్టీని బలోపేతం చేయడానికి లేక ముంచడానికి అర్థం కావడం లేదని పలువురు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా అధికారం చేపట్టినప్పటి నుండి రాజంపేట నియోజకవర్గంలో నాయకుల మధ్య అనైక్యత ఉందనేది సత్యం. ఎవరికి వారు ఇంచార్జ్ తామంటే తామంటే ప్రకటనలు చేర్చుకోవడం సత్యం. అయితే ఇంచార్జ్ కావాలంటే అధిష్టానం వద్ద తమ బలం, బలగం, ఇతర విషయాలను నిరూపించుకొని ప్రయత్నాలు కొనసాగించాలి కానీ రాజంపేటలో ఇంచార్జ్ గొడవ వైసీపీకి మేలు చేసేలా వ్యవహారాలు కొనసాగుతున్నాయని బహిరంగంగానే పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి తాము గతంలో దేశాన్ని ఏదైనా నేతలుగా చంద్రబాబును మించిన టిడిపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్న కొందరు సీనియర్ నాయకులు మాత్రం ప్రతి నాయకుడిని వ్యతిరేకించే పని పెట్టుకుని, వైసీపీ నాయకులతో చట్టా పట్టాలు వేసుకుని సదరు నాయకులు కార్యకర్తలు టిడిపిలో చేరారని చెప్పుకుంటూ తిరగడం తో పాటు తమకు నచ్చని నాయకులపై ఫిర్యాదులు చేయడమే పనిగా కొందరు నాయకులు వ్యవహరిస్తున్నారు. అయితే సీనియార్టీ అనేది పార్టీకి ఉపయోగపడితే బాగుంటుందని, అలా కాకుండా ఇతర పార్టీలకు ఉపయోగపడితే కూర్చున్న కొమ్మని నరుక్కుంటే ఎలాంటి ఫలితం వస్తుందో భవిష్యత్తులో అదే ఫలితం అనుభవించవలసి వస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు సదరు సీనియార్టీ నాయకులకు హితవు పలుకుతున్నారు.

**పార్టీ నిబంధనలను పట్టించుకోరా?**

రాజంపేట నియోజకవర్గంలో కొన్ని మండలాలలో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వైసిపి నాయకులను కార్యకర్తలను పార్టీలో చేరినట్లు చెబుతూ బహిరంగంగా వారితో తిరుగుతున్నారు. మరి పార్టీ నిబంధనల ప్రకారం ఎవరైనా తెలుగుదేశం పార్టీలో చేరాలంటే గతంలో ఉన్న పార్టీకి వారు రాజీనామా చేసి అధిష్టానానికి సమాచారం అందించి పార్టీలో చేరవలసి ఉంటుంది. అయితే గత కొంతకాలంగా కొందరు వైసిపి నాయకులు పార్టీలో చేరారని చెబుతున్న వారు వైసిపి కి రాజీనామా చేసిన దాఖలాలు కానీ, నిబంధనలు మేరా టిడిపిలో చేరిన దాఖలాలు కానీ కనిపించకపోవడంతో ఇదేమి ఖర్మరా దేవుడా అని పలువురు తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి టిడిపి పార్టీ అంతర్గత సమావేశాలకు కూడా వైసీపీకి ఏజెంట్లుగా వారిని కూడా తీసుకువెళ్తూ తాము తెలుగుదేశంలో గొప్ప నాయకులు అని చెప్పే నాయకులకు తెలుగుదేశం అధినేత ఇచ్చిన విధివిధానాలు తెలుసో లేదో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరి మనిషి ఇక్కడ మనసు అక్కడ ఉన్న నాయకులు ఇక్కడ లేకుండా అక్కడ ఉండకుండా మధ్యలో కార్యకర్తలను బలి పశువులు చేసేందుకే ఇలాంటి రాజకీయాలు కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవలసిన అవసరం ఉంటుందని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికే కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, తమకు ఏ పనులు జరగడం లేదని, కనీసం అధికారులు కూడా పట్టించుకోవడంలేదని రాజంపేట తెలుగు తమ్ముళ్లు గగ్గోలు పెడుతూ పార్టీపై వ్యతిరేకత ప్రదర్శిస్తూ వ్యక్తిగత పనులు చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని, మరి అసలు టిడిపి పార్టీ రాజంపేట నియోజకవర్గంలో ఎదగకూడదని జరుగుతున్న కుట్రలు ఫలిస్తే మాత్రం భవిష్యత్తులో రాజంపేటలో టిడిపి కనుమరుగవ్వడం ఖాయం. ఇప్పటికైనా టిడిపిలో ఇలాంటి చర్యలకు అధిష్టానం చరమగీతం పాడి పార్టీని గాడిని పెట్టేలా చర్యలు తీసుకోకపోతే మాత్రం రాజంపేట నియోజకవర్గంలో టిడిపి పరిస్థితి దయనీయంగా మారే అవకాశం ఉంటుంది. ఎందుకంటే కుండను నింపేందుకు ఎన్ని నీరు పోసినా కింది పక్క బొక్క పెట్టేవారు రోజురోజుకు అధికమైతే ఎన్ని నీరు పోసినా ఆ కుండ నిలవదు నీరు ఉండదు అనే పరిస్థితి రాజంపేటలో నెలకొని ఉంది. పార్టీ అండదండలతో ఎదిగిన సీనియర్లు ఇప్పటికైనా ఆశ్రయమిచ్చిన పార్టీకి అండగా నిలుస్తారో లేక పార్టీతో పనేముంది తమకు వ్యక్తిగత అవసరాలే ముఖ్యం అంటూ ఎక్కడ అవసరం ఉంటే వారి వైపు జై కోడతారో వేచి చూడాలి. మొత్తానికి రాజంపేటలో టిడిపిని నిలబెట్టేందుకు కొందరు పనిచేస్తుంటే కింద నుంచి లాగేందుకు మరికొందరు పనిచేస్తున్నారని, మరి పసుపు తోటలో బులుగు పూలు పూయించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న కొందరు సీనియర్లకు అధిష్టానం ఎటువంటి గుణపాఠం చెబుతుందో వేచి చూడాలని తెలుగు తమ్ముళ్లు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.




## ప్రజా ధనం వృధా..

### -వనమహెూత్సవం పేరుతో మొక్కలు నాటుతారు
### - పెద్ద చెట్లను నరుకుతారు.. - పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలం హరితహారం మరియు వనమహెూ త్సవంలో సందర్భంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మొక్కలు నాటుతారు విద్యుత్తు వైర్ల విద్యుత్ స్తంభాలు పేర్లతో గ్రామాలలో పెద్ద పెద్ద చెట్లను నరుకుతున్నారు ఫారెస్టు అధికారులు మాత్రం చూసి చూడనట్లు ఎవరిస్తున్నారు కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారు హరితహారం వనమహెూత్సవం పేరుతో గ్రామాలలో రోడ్డు వెంట విద్యుత్తు వైరుల కింద మొక్కలు నాటి కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారు అడవిలో వ్యవసాయ పొలాల గెట్టు ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటాలి కానీ గ్రామాలలో మాత్రం అధికారులు వన మహెూత్సవం పేరుతో విద్యుత్ స్తంభాల కింద మొక్కలు నాటి పెద్దగా అయిన తర్వాత చెట్లను నరు కుతున్నారు చెట్లను నరకడానికి అధికారం ఎవరిచ్చారు ఫారెస్ట్ అధికారులు ఏం చేస్తున్నారు ప్రభుత్వ ధనం కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారు అధికారులు స్పందించి చెట్లను నరకకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఫారెస్ట్ అధికారులుది ఎంతైనా ఉంది స్పందించి చెట్లను ప్రకృతిని కాపాడుకోవాలి ఇంతకు ఫారెస్ట్ కారులు జాడఎక్కడ ప్రజలు అంటున్నారు.

## మానవతా విలువలు ఉచిత సేవలు పెంచాలి




**కలకడ, మేజర్ న్యూస్ :** మండల మానవతా సంస్థ సభ్యులు కార్యవర్గ సభ్యులు పాఠశాలల్లో విద్యార్థుల్లో గ్రామస్తులలో మానవతా విలువలు తెలియజేసి ఉచిత సేవలను మరింతగా పెంచాలని ఆ సమస్త జిల్లా కార్యవర్గ సభ్యులు వైవి రమణ అన్నారు ఆదివారం కలకడ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షులు పివి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన నెలవారి సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రసంగించారు కల్కడ కెవిపల్లి కలికిరి గుర్రంకొండ మండలాలలోని అవసరమైన వారికి కేవలం ఫ్రీజర్ బాక్సులు ఉచిత శాంతిరథం మాత్రం అందించడంతోనే సేవలు ముగించుకున్న ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మానవతా విలువలు పెంచే విధంగా తల్లిదండ్రులు గురువు దైవం వారి వీధి బాధ్యతలను తెలియజేయాలని మొక్కల పెంపకం విశ్రాంతి బల్లుల ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు శాంతి మార్గాలను సూచించి వారు రాణించే రంగాలలో ప్రోత్సహించాలని ఆదర్శవంతలను పరిచయం చేయాలని గుర్తు చేశారు. మానవతా సంస్థ ఆధ్వర్యంలో గత మాసంలో చేసిన విధంగా కనీసం ప్రతి మూడు మాసాలకు ఒకరు ఉచిత కంటి వైద్య సేవలను అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు శ్రీహరి శ్రీనివాసులురెడ్డి సయ్యద్ సాక్ష్యం కాజీపేట జీవీ రమణ పివి రమణ సంజీవయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ జెసిఎం చర్చ్ పాస్టరుగా రెవరెండ్ డాక్టర్ ఆనంద్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణంలోని సీఎస్ఐ జెసిఎం చర్చి పాస్టరుగా రెవరెండ్ డాక్టర్ కే.ఆనంద్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పనిచేసిన రెవరెండ్ డాక్టర్ సునీల్ వరకుమార్ హైదరాబాదులోని ఏసిటిసి కాలేజ్ ప్రిన్సిపల్ గా బదిలీ అయ్యారు.పులివెందులలో పనిచేస్తున్న రెవరెండ్ ఆనంద్ ఇక్కడికి వచ్చారు.మదనపల్లె చర్చిలో ఏడేళ్లపాటు సుదీర్ఘ సేవ చేసిన రెవరెండ్ సునీల్ వరకుమార్,లూసీ దంపతులను చర్చి కమిటీ సభ్యులు ఆనంద్,భక్తవత్సలం,సుజాత దీన,జుగ్ను,శేఖర్ తదితరులు దుశ్శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సెక్రెటరీ భక్తవత్సలం మాట్లాడుతూ మదనపల్లెలో ఏడేళ్లపాటు సేవ చేసిన డాక్టర్ సునీల్ వరకుమార్ పట్టణ పరిసర ప్రాంతాల్లో ఏడు సంఘాలను స్థాపించడం జరిగిందన్నారు.ఆయన చూపిన మార్గంలో తామ పయనిస్తూ క్రైస్తవుల అభ్యున్నతికి పనిచేస్తామని తెలిపారు.అనంతరం కొత్తగా ఇక్కడికి వచ్చిన రెవరెండ్ ఆనంద్,కళ్యాణి దంపతులను సత్కరించి ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మలను కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ని ఒంటిమిట్ట నందు మర్యాదపూర్వకంగా ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు కడప చెన్నై ప్రధాన రహదారిపై గల శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ వేదికకు ఎదురుగా ఉన్న మయూర గార్డెన్స్ నందు ఆదివారం కలిశారు. వారికి పుష్పమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సోమశిల వెనుక జలాలను ఒంటిమిట్ట చెరువుకు నింపేందుకు గతంలో ఏర్పాటు చేసిన పైపులైను దెబ్బ తిన్నదని, దాని మరమ్మత్తు చేపట్టాలని వారిని కోరినట్లు తెలిపారు. ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న పలు సమస్యలపై వారికి వినతిపత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాసరాజు, రోశయ్య, రమణ, ఫిష్ రమణ, వెంకట కృష్ణారెడ్డి, బాలకృష్ణ, మోదుగుల నరసింహులు, నామాల వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీహరి, మాధవరం శీను, రామ్మూర్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం




**సిద్ధవటం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్ధవటం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఆదివారం ఈరోజు మాధవరం 1 గ్రామ పంచాయతీలోని 36,35 వ బూతులలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పెన్షన్ తీసుకుంటున్న అవ్వ తాతలను, తల్లికి వందనం వస్తున్న తల్లిదండ్రులను వారి పిల్లలను, దీపం పథకంకు అర్హులైన మహిళలకు వారి అభిప్రాయాలు తెలుసుకొన్న మోహన్ రెడ్డి , కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో తీసుకువచ్చిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే నాలుగు సంవత్సరాలలో మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా తీసుకుపోయే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు వారి సారథ్యంలోని మంత్రివర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి పేద కుటుంబాన్ని సంపన్న కుటుంబం గా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ పథకం ఫలాలను అన్ని కుటుంబాలకు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎవరికైనా అనివార్య కారణాలవల్ల పథకాలు అర్హులకు అందకపోతే వారికి కచ్చితంగా న్యాయం జరిగే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ శాంతియుత పాలన, అభివృద్ధి పాలన,సంక్షేమ పాలన, విజనరి పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల టీడీపీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ నాగూరు వీరభద్రుడు,కరమళ్ల భాష గ్రామంలోని టీడీపీయూత్ పెగడ హరిప్రసాద్, బషీర్, వెంకటేష్, మురళి మరియు బూత్ కన్వీనర్స్ చెన్నకేశవులు, సుబ్బరాయుడు, యానాది, కమల్ బి, మౌలాలి,రహత్తున్ బి గ్రామ ప్రజలు, పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ రొమ్మాల మునికృష్ణారెడ్డి వర్ధంతి






**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజాచైతన్య స్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం మదనపల్లెలో భరతముని ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ రొమ్మాల మునికృష్ణారెడ్డి 8వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది.స్థానిక ప్రశాంత్ నగర్ నందు గల జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ప్రముఖ నవల రచయిత టి.ఎస్.కృష్ణమూర్తి అధ్యక్షతన ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో భరతముని ఆర్ట్స్ అకాడమీ ద్వారా మదనపల్లెలో కళామతల్లికి స్వర్గీయ రొమ్మాల మునికృష్ణారెడ్డి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రతి ఏటా వారి పేరిట ఒక విశిష్ట వ్యక్తికి ప్రతిభా పురస్కారం అందించినట్లే ఈ ఏడాది విలక్షణ సంగీత విద్వాంసులు,చలనచిత్ర సంగీత దర్శకులు హైదరాబాదుకు చెందిన గుంటూరు శంభు ప్రసాద్,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణకు ప్రజా చైతన్య స్రవంతి-2025 ప్రతిభా పురస్కారాలను అందజేయడం ఆనందంగా ఉందని గొల్లపూడి తిరుపతి రావు ప్రకటించారు.ఇందులో ముఖ్య అతిథి జ్ఞానోదయ విద్యాసంస్థ కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు మాట్లాడుతూ ఎందరో మహానుభావులను మదనపల్లికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి మునికృష్ణా రెడ్డి అన్నారు.ఆయనతో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. .పురస్కార గ్రహీత,విశిష్ట అతిథి చలనచిత్ర సంగీత దర్శకులు గుంటూరు శంబు ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని సన్మానాలు సంపద,గుర్తింపును తెస్తే,మరికొన్ని సంతృప్తిని ఇస్తాయని తెలిపారు.నేడు ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడం రోమ్మాల ముని కృష్ణరెడ్డి చేతులతో అందుకున్నంత సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,న్యాయవాది గుంటూరు శంభుప్రసాదులకు ప్రజా చైతన్య స్రవంతి 2025 ప్రతిభ పురస్కారాలను ప్రదానం చేయడంతోపాటు శాలువ,పూలమాల,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది పుట్టపర్తి ప్రభాకర్ రెడ్డి,ధర్మాదిపతి నాగభూషణ రావు,నాగరాజ,జగన్మోహన్,ధనలక్ష్మి, లైబ్రరీయన్ ఆర్.వసంతకుమారి,సంపత్ కుమార్,అంజలి,ప్రసన్నలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
28 జూలై 2025

# టిడిపి ఇన్సార్జ్, కుడా చైర్మన్ ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా స్వాగతం



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఆదివారం మంగంపేట నందు జరిగిన డోర్ టు డోర్ సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపా నంద రెడ్డి వారి సతీమణి ముక్కా వరలక్ష్మి లు, నాయు కులు, కార్యకర్తలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు క్రేన్ సాయంతో గజ మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మానికి నియోజ కవర్గం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది నాయకులు కార్యకర్తలు, అభిమా నులు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఓబులువారిపల్లి మండలం మంగంపేటలోని పలు నివాసాలను సందర్శించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. వారి సమస్యలు తెలుసుకుని గతంలో అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల స్పందనను తెలుసుకున్నారు. అనంతరం కోడూరు 20 ఏళ్ల వెనకబాటును తీర్చే ఒక్క అడుగు సోమశిల బ్యాక్ వాటర్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి విజ్ఞప్తి చేసిన టీడీపీ పార్టీ ఇంచార్జ్, చైర్మన్ రైల్వే కోడూరు అభివృద్ధి పథంలోకి రావాలన్న దృఢ సంకల్పంతో,రైతన్నల కష్టాలను తీరుస్తూ పంట భూములకు సోమశిల బ్యాక్ వాటర్స్ అందేలా చర్యలు తీసుకోవాలని ముక్కా రూపా నంద రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి విన్నవించారు. ఈ సందర్భంగా ముక్కా వారిపల్లినీ వాసా నికి వచ్చిన మంత్రి రామానాయుడుకి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కా వరలక్ష్మి ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రేమ ఆదరణే మాకు బలము అని మీరు ఇచ్చిన మా బాధ్యతను మరింత పెంచింది. ప్రజల మధ్యకి వచ్చి, ప్రతి ఇంటిలోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే మా లక్ష్యం అని అన్నారు. అదే విధంగా పారుదల శాఖ మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు ఇది ప్రజలు కూటమి పై చూపుతున్న నమ్మకానికి నిదర్శనం అని ఇది ప్రజల ఆశయాలను నెరవేర్చడమే మా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి నాయకులు జగన్ మోహన్‌రాజు, మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం,అనిత టిడిపి నేతలు, గ్రామస్తులు,కార్యకర్తలు, అభిమానులు భారీస్థాయిలో పాల్గొన్నారు.

# కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

– ప్రయాణికులు అప్రమత్తమై సమచారం ఇచ్చారు – వెంటనే ట్రెయిన్ ఆపిన గార్డ్ – పరీక్షించి తిరిగి పంపిన అధికారులు



**నండలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల రైల్వే కేంద్రం పరిధి నందు కన్యాకుమారి – పూణే మధ్య నడిచే జయంతి ఎక్స్ప్రస్ రైలు కింద భాగంలో పొగలు వచ్చాయి.కన్యాకుమారి నుండి పూణే మధ్య ఈ జయంతి ఎక్స్ప్రెస్ నడుస్తుంది. ఆదివారం రైలు లోని ఏసీ భోగి లోని కింద భాగంలో పొగలు రావడంతో గమనించిన ప్రయా ణికులు గార్డుకు సమాచారం ఇచ్చారు. మొదట హస్తవరం సమీపంలో పొగలు రావడం తర్వాత నందలూరు లో పొగలు రావడం జరిగింది. ప్రయాణికులు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన గార్డు రైలును నందలూరు రైల్వే స్టేషన్ లో నిలిపివేశారు. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది రైలు నందలూరులో ఆపి తనిఖీలు నిర్వహించారు. అగ్నిమా పాక సిబ్బందికి సమాచారం అందించారు. రాజంపేట నుండి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పడానికి వచ్చారు. రైల్లోని ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు రైల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వ హించిన సిబ్బంది రైలు చక్రాల సమీపంలో ఉన్న బ్రేకుల వద్ద నుంచి పొగలు వస్తున్నాయని గమనించి మరమ్మతులు నిర్వహించారు. రైలు ప్రమాదం లేదని చెప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నరు. మరమ్మతుల అనంతరం తిరిగి రైలు ప్రయాణం కొనసాగింది.



# మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి అదనపు బాధ్యతలు

– ఏపీ అసెంబ్లీ మైనార్టీ కమిటీ మెంబరుగా ఎంపిక

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాకి రాష్ట్ర ప్రభుత్వంఅదనపుబాధ్యతలు అప్పగిం చింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం నియోజకవర్గంలోని పలువురు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సమర్థత, పనితీరును గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు ఏపీ అసెంబ్లీ మైనారిటీ కమిటీ మెంబరుగా నియమించడం హర్షణీయమన్నారు. ఎమ్మెల్యేగా మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారని,ప్రస్తుతం అదనపు బాధ్యతలు అప్ప గించడంతో మరింత ఉత్సాహంగా పనిచేస్తారని ఆయన వారు ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరిం చాలని ఆకాంక్షిం చారు. అనం తరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తు న్నానని,పార్టీ అధిష్టానం తనపై పూర్తి విశ్వాసం ఉంచడం పట్ల ఆనందంగా ఉంద న్నారు. మైనార్టీ కమిటీ మెంబరుగా తన బాధ్యతలనుసక్రమంగానిర్వర్తిస్తానని, మైనార్టీ లఅభ్యున్నతికిశక్తివంచనలేకుండా పనిచ ేస్తాననిస్పష్టంచేశారు. తనపై అభిమానం చూ పుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజ లకుజీవితాంతంరుణపడి ఉంటానన్నారు.



# నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మలకు రైల్వే కోడూరు నేతల ఘన స్వాగతం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గానికి నీటి పారుదల శాఖ మంత్రి మొట్టమొదటి సారిగా రైల్వే కోడూరు నియోజకవర్గానికి రావడంతో జిల్లా సరిహద్దు ప్రాంతం కుక్కల దొడ్డి నుండి రైల్వే కోడూరు టిడిపి కార్యాలయం వరకు ఘన స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు మాజీ టిడిపి ఇంచార్జ్ విశ్వనాథ నాయుడు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేనివిశ్వేశ్వర్‌నాయుడు,బత్యాల చంగల్ రాయులుఘనంగామంత్రికిస్వాగతం పలికా రు. అనంతరం టిడిపికి చెందిన ప్రముఖులు నిమ్మల రామా నాయు డును శాలువాలతో, పూలమాలలతోను ,గజమాల తో ఘనంగా స్వాగతంపలికారు. అనంతరం మంత్రితో వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోనీటి సమస్యలు, ప్రొటెక్షన్ వాల్ ఏటి పరివాహక ప్రాంతంలో ఇటీవల భారీ వర్షాలతో ఇండ్లు చందనపుచెట్లు తదితర సమస్యలు ఎక్కువగా ఉన్నాయని త్వరితగతిన వాటిని పరిష్కరించి ఆదుకోవాలనివారుమంత్రిదృష్టికి తీసుకెళ్లా రు. కార్యక్రమంలోమాజీజెడ్పిటిసి నాయుడోరి రమణ ముక్కర శంకరయ్య నాయుడు సుబ్బ రాఘవులు, శ్రీకారం శివయ్య తోపాటు రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన టిడిపికార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జంగాల శివరాంను కలసిన లారీ అసోసియేషన్ సభ్యులు

– మార్కెట్లో లారీ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మనుగా నియమి తులైన జంగాల శివరాంను మదనపల్లె లారీ అసోసియేషన్ సభ్యులు ఆయన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. ఇందులో భాగంగా శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా లారీ యజ మానులు ఎదుర్కొం టున్న పలు సమస్యలను చైర్మన్ జంగాల శివరాంకు విన్నవించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మార్కెట్లోని సమస్యలు ఒక్కొక్క టిగా తీర్చడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చా రన్నారు. ఈ సందర్భంగా జంగాల శివరాం రాయల్ మాట్లాడుతూ లారీ అసోసి యేషన్ ప్రతినిధులు తన సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. అందరి సహకారం తో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో లారీ అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు జె.ఎల్ సుధాకర్ నాయుడు, సెక్రటరీ అహ్మద్ పీరా,కోశాధికారి సురేంద్ర నాయు డు,సంయుక్త కార్యదర్శి గంగాధర్, సభ్యులు షమి, శివ, బాబు,నాగభూషణ, హుస్సేన్ బాషా,సర్వర్ హుస్సేన్,రసూల్, వెంకటేష్, రామ్మో హన్,దాము పాల్గొన్నారు.



# గంగమ్మజాతర సందర్భంగా విందు హాజరైన చమర్తి





**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఏకశిలా నగరం ఒంటిమిట్ట ముకుందాశ్రమంలో గంగమ్మ జాతర సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజును ముకుందాశ్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రోశయ్య విందు భోజనానికి ఆహ్వానించారు. విందు భోజనం తర్వాతసు పరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామపంచాయతీలో ముఖం ద్రాస్యం మరియు కొండ మాచుపల్లి నందు తెలుగు తమ్ముళ్లతో కలిసి ఇంటింటికి సుపరి పాలన తొలిఅడుగు కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసిన మంచి పనులను ప్రజల ముందు ఉంచుతూ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఏమైనా ఉంటే వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు మా గ్రామంలో నీటి సమస్య తో ఇబ్బందులు పడుతున్నామని ఆయనకు తెలియజేయడంతో ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరించి వెంటనే నీటి సమస్య తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాసరాజు, రోశయ్య, రమణ, ఫిష్ రమణ, వెంకట కృష్ణారెడ్డి, బాలకృష్ణ, మోదుగుల నరసింహులు, నామాల వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీహరి, మాధవరం శీను, రామ్మూర్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వం ప్రజల పక్షం: వైసీపీ పాలనలో విధ్వంసం



## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

**నందలూరు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజల పక్షమని గత వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం అయిందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ఆడపురులో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ మాట్లాడుతూ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సూచన మేరకు కూటమి ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని వైసీపీ కార్యకర్తల సైతం ప్రభుత్వ పథకాలు మాకు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై కొంతమంది మాత్రము దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు ప్రభుత్వంపై ఏదోరకంగా బురద జల్లాలని వైకాపా నాయకులు ప్రయత్నం చేస్తున్నారన్నారు వైకాపా నాయకులు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మరని అన్నారు చంద్రబాబు పాలనలో ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమం పరుగులు పెడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనిట్ కో కన్వీనర్ రమేష్ బీసీ, ఆరు మణికంఠ, గురుకుల పాఠశాల చైర్మన్ వేణు నాయకులు భాను, చంద్ర, రామయ్య ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై గెస్ట్ లెక్చర్



**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మషీన్ లెర్నింగ్, మరియు సిఎస్సి (ఏఐ) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏఐ ఫౌండేషన్, ఫ్రాంచరీస్ అండ్ ఫ్యూచర్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జి.ఎన్. వివేకానంద, అసోసియేట్ ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్), వేలూరు హాజరై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రాథమిక అంశాలు, తాజా పరిశోధనల ధోరణులు, పరిశ్రమలలో ఏఐ ప్రాముఖ్యత, భవిష్యత్తులో దీని పాత్ర గురించి ఆయన వివరంగా వివరణ ఇచ్చారు. విద్యార్థులు ఏ రంగాల్లో నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి, పరిశోధనలో ఎలా భాగస్వాములు కావాలి అనే అంశాలపై స్పష్టత నిచ్చారు. ఈ గెస్ట్ లెక్చర్ విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటు, ఏఐ రంగంపై అవగాహనను పెంపొందించింది. ఈ కార్యక్ర మంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు, అన్న మాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎన్.వి. నారాయణ ,కంప్యూటర్‌సైన్స్‌అండ్‌ఇంజనీరింగ్‌విభాగాధిపతిడా. ఎం. సుబ్బారావు , ఏఐ, ఎమ్మెల్‌సిఎస్సి (ఏఐ) విభాగాధిపతి డా. ఎన్. పెంచలయ్య , కోఆర్డినేటర్లు బి. నవీన్ కుమార్ డా. స్వర్ణ సురేఖ పాల్గొన్నారు.




# 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లె,ఎర్రవారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెం లతో పాటు కదిరి, ఎన్.పీ.కుంట, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయిం చుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి,కంటివైద్యులు సురేష్ బాబు, భార్గవి,ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజ గోపాల్‌రెడ్డి,ఆసుపత్రిసిబ్బంది పాల్గొన్నారు.

# వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం



**పీలేరు మేజర్‌న్యూస్ :** వచ్చిన రహస్య సమాచార మేరకు రాయచోటి చిత్తూరు జాతీయ రహదారి పీలేరు సమీపంలోని బోడు మల్లు వారి పల్లి వద్ద శనివారం అర్ధరాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వాహనం అతివేగంగా చిత్తూరు మార్గం వైపు దూసుకుని వస్తుండగా గమనించి ఆ వాహనాన్ని ఆపుటకు ప్రయత్నించగా ఇది దూరంలో వాహనం కొద్ది దూరంలో ఆపి డ్రైవర్‌తో పాటుమరికొందరుపరారీ అయ్యా రని అటవీ క్షేత్రఅధికారి జయ ప్రసాద్ రావు ఆదివారం మధ్యాహ్నం తెలి పారు. వాహనాన్ని తనిఖీ చేయగా 167.5 కేజీలు ఎర్రచందనం ఉందని అటవీ క్షేత్ర అధికారి జయప్రసాద్ రావు తెలిపారు. ఈ దాడులలో ఎఫ్‌బివొకే శ్రీనివాసన్,బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలు,ర్యాగింగులకు దూరంగా ఉండాలి

– సీఐ జీవన్ గంగానాథ్ బాబు సూచనలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు మత్తు పదార్థాలు,ర్యాగింగులకు దూరంగా ఉండాలని సీఐ జీవన్ గంగానాథ్ బాబు సూచించారు. ఆదివారం కస్తూరిబా జూనియర్ కాలేజ్ కళాశాల నందు యాంటీ డ్రగ్స్,సైబర్ క్రైమ్,మైనర్ డ్రైవింగ్ మరియు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని,వాటికి బానిసైతే భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమైపోయా యని, వాటిపట్లఅప్రమత్తంగాఉండాలన్నారు. ఓటీపీలపేరుతోఖాతాలలోనగదు మాయం చేస్తారన్నారు. మత్తు పదార్థాలు,ర్యాగింగ్ వంటివి మీ పరిసరాలలో ఎక్కడైనా జరిగితే మా దృష్టికి తీసుకురావాలనితెలిపారు. ఈకార్యక్ర మంలో కాలేజ్ ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# భారత క్షిపణిశక్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం

– కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.కే.బాషా



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతీయ అను శక్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.కే.బాషా పేర్కొన్నారు.ఆదివారం గుర్రంకొండలో అబ్దుల్ కలాం వర్ధంతిని పార్టీ నాయకులతో కలిసి జరుపు కున్నారు.ఇందులో భాగంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కే.బాషా మాట్లాడుతూ డాక్టర్ అవుల్ పకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలామ్ అక్టోబర్ 15,1931న తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఓ సాధారణ ముస్లిం కుటుంబంలో జన్మిం చారని, బాల్యంలోనే కుటుంబ ఆర్థిక స్థితి దుర్బలంగా ఉండటంతో కలామ్ చిన్నతనం నుంచే పేపర్లు పంపిణీ చేస్తూ చదువుతోపాటు ఇంటికి సహాయం చేసేవార న్నారు.చదువుపట్ల ఉన్న ఆసక్తితో మొదట తిరుచ్చిలోని స్కూల్లో విద్యాభ్యాసం పూర్తిచేసి,చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో (ఎంఐటీ) ఏరోనాటికల్ ఇంజినీరింగులో పట్టభద్రులుగా నిలిచారు.పైలట్ పరీక్షలో తొలిసారి విఫలమైనప్పటికీ, ఆయన నిరాశ చెందకుండా భారతదేశానికి అంకితంగా శాస్త్రవేత్తగా మారారని,కలామ్ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయనే భారత తొలి స్వదేశీ ఉపగ్రహ వాహక నౌక (ఎస్ఎల్వి -3) నిర్మాణానికి నాయకత్వం వహించారన్నారు.అనంతరం రక్షణ పరిశోధనా సంస్థ (డిఆర్డిఓ)లో పనిచేస్తూ అగ్ని,ప్రతీష్ఠ,త్రిషూల్,నాగ వంటి ప్రక్షేపణ క్షిపణుల రూపకల్పనలో కీలక పాత్ర పోషిం చారు.ఆయన కృషితో భారతదేశం స్వయం సమృద్ధ మిస్సైల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించింది.ఇదే కారణంగా ఆయనను మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా అని బిరుదు గడించారన్నారు.అంతరిక్ష రంగంలో భారత అభివృద్ధికి గొప్ప తోడ్పాటు అందించిన కలాం మానవ అంతరిక్ష ప్రయోగాలకు పునాది వేశారు.భారత అణు పరీక్షలైన పోక్రాన్-2 విజయవంతం కావడంలో కూడా ఆయన పాత్ర అపూర్వమన్నారు.2002లో ఆయన భారత దేశ 11వ రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించి, 2007 వరకు సేవలందించారు.రాష్ట్రపతి హోదాలో ఉన్నప్పటికీ,సాధారణ ప్రజలకు విద్యార్థులకు దగ్గర య్యారు.కలామ్ జీవితాంతం విజ్ఞానానికి,విద్యార్థుల కలలకుశక్తినిచ్చేవిధంగాజీవించారు.ఆయనకి పద్మ భూషణ్, పద్మవిభూషణ్,భారతరత్న వంటి అత్యున్నత జాతీయ పురస్కారాలు లభించాయి.డాక్టర్ కలామ్ తమ జీవితాన్నిసాధారణరైతుబిడ్డగాప్రారంభించి,శాస్త్ర విజ్ఞానంలో అత్యున్నత స్థాయికి చేరి,దేశ అధ్యక్షునిగా అభివృద్ధి మార్గాన్ని చూపిన మహాన్ వ్యక్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.డాక్టర్ ఎస్.కే.బాషా, మండల అధ్యక్షులు ఫైరోజ్ ఖాన్,సయ్యద్ హుజైతుల్లా,జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ షమీరుద్దీన్,రోజ్ బాషా పాల్గొన్నారు.

## నాణ్యమైన మెడిసిన్స్ అందించడమే లైఫ్ కేర్ ఫార్మసీ లక్ష్యం

– ఫార్మసీ యజమానులు ఉపేంద్ర,రాజశేఖర్,ప్రసాద్ స్పష్టం

– ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు




**మదనపల్లె, మేజర్న్యూస్ :** జబ్బులతో బాధపడే వారికి నాణ్యమైన మెడిసిన్స్ అందించడమే లైఫ్ కేర్ ఫార్మసీ లక్ష్యమని ఫార్మసీ యజమానులు ఉపేంద్ర, రాజశేఖర్,ప్రసాద్ స్పష్టం చేశారు. ఆదివారం మదనపల్లి పట్టణం,శ్రీకృష్ణ కళ్యాణ మం డపం ఎదురుగా లైఫ్ కేర్ ఫార్మసీని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ లైఫ్ కేర్ ఫార్మసీలో ప్రతి ఒక్కరికి అవసరమైన మెడి సిన్స్, టానిక్స్,ఔషధానికి సంబంధించిన వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,రన్ టీవీ అధినేత సిరివేలు చరణ్ కుమార్, ఎమ్మెల్యే సోదరుడు జంషీర్,మాజీ కౌన్సిలర్ శేషు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు బోర్వెల్ వెంకటేష్, దేవేంద్ర రెడ్డి,బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్, పాత్రికే యుడు వివి రాజు,ఉప సర్పంచ్ నాగరాజ తదితరులు హాజ య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జబ్బులతో బాధపడే వారికి అది తక్కువ ధరలకే నాణ్యమైన,బాగా పనిచేసే మందులు లైఫ్ కేర్ ఫార్మసీలో లభిస్తాయన్నారు.మందులతోపాటు చిన్న పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడే పౌడర్లు అందుబాటులో ఉంటాయన్నారు.కావున పట్టణ ప్రజలు లైఫ్ కేర్ ఫార్మసీ సేవలను వినియోగించుకోవాలన్నారు.అంతకు ముం దుఅతిథులుగాలైఫ్కేర్ఫార్మసీ యజమానులు ఉపేంద్ర, రాజశేఖర్,ప్రసాద్ ఘనస్వాగతం పలికారు.

# అభివృద్ధి ప్రజా సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందివ్వడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





**సిద్ధవటం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు టీడీపీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జంగాలపల్లి గ్రామపంచాయతీ జంగాలపల్లిలో ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నమండల క్లస్టర్ ఇంచార్జి దశరథ రామానాయుడు జంగాలపల్లి గ్రామం నందు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం పాలన గురించి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా నాలుగు సంవత్సరాల కాలంలో మరెన్నో సంక్షేమ పథకాలు మన రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ప్రవేశపడతారని వారికి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ రామానాయుడు , గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, ఎక్స్ సర్పంచ్, చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచి ప్రతినిధి శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దాతృత్వం చాటుకున్న సుండుపల్లె మానవత సంస్థ



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లె మండలం డి గుల్ల వాళ్ళపల్లెకు చెందిన జ్యోతి 16 సంవత్సరాల అమ్మాయి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు సెయింట్ జాన్ హాస్పిటల్ నందు చికిత్స ఉన్నది ఆ అమ్మాయి చికిత్సకు దాదాపు 15 లక్షలు ఖర్చు అవుతుందని హాస్పిటల్ వారు చెప్పారు ఈ విషయాన్ని గమనించిన మానవతా సంస్థ వారు చైర్మన్ గంగిరెడ్డి గారి 10,000 తో సహా మొత్తం 17,000 అమ్మాయికి నగదు రూపంలో ఉదయం అందజేయడం జరిగింది

# ప్రభుత్వ వైఫల్యాలపై సీపీఐ ప్రత్యక్ష పోరాటాలు సూపర్ సిక్స్ అమలులో ప్రభుత్వం వైఫల్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు

**కేవి పల్లి మేజర్న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ప్రజా వ్యతిరేకత కూడకట్టుకుందని, సూపర్ సిక్స్ పథకాలు అమలులో వైఫల్యం చెందిందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు ఆరోపించారు.సీపీఐ పీలేరు నియోజకవర్గ 2వ మహాసభ సందర్భంగా స్థానిక క్రాస్ రోడ్డు నుంచి మదనపల్లి రోడ్డు దర్గా వరకు ఘనంగా ప్రజా ప్రదర్శన నిర్వహించారు అనంతరం దర్గా ఆవరణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ ఇళ్ళు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రైతు పెట్టుబడి సాయం డబ్బులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు ఉచత బస్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకు 1500 ఇస్తామన్న హామీ అమలు చేయాలని, సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకంగా మాట్లాడినకూటమినేతలు ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు బిగింపు ఎవరి ప్రయోజనాల కోసమే చెప్పాలని కోరారు. హంద్రీనీవా గాలేరు -నగిరి నీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలని సాగు నీరు త్రాగునీరు అందించాలని కోరారు.తెగిపోయిన అన్న మయ్య ప్రాజెక్టు పుణంనిర్మించాలని కోరారు.కడప బెంగళూరు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, ప్రజా ఉద్య మాలపై పోలీసు ఆంక్షలు విధించడం మానుకోవాలని కోరారు.ఆగస్టు 10 11 12 తేదీలలో మదనపల్లి లో జరగనున్న సీపీఐ 2వ మహాసభలనువిజయవంతంచేయాలనికోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, సీపీఐ సహాయ కార్యదర్శి నరసింహులు,పివి రమణ, యశోదా, శ్రీనివాసులు, డప్పు కళాకారుల సంఘం నాయకులు రమణ, ఏఐటీయూసీ నాయకులు మహబూబ్ అలీ,జలాలుద్దీన్, పాల్గొన్నారు.



# అప్పు...ముప్పు!లోన్ యాప్లతో చిక్కులే

**వీరబల్లి మేజర్ న్యూస్ :** అత్యవసరమనో, సులువుగా రుణం వస్తుం దనో లోన్ యాప్ లను ఆశ్రయిస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్టే చిన్న మొత్తానికి సైతం ప్రాసెసింగ్ ఫీజు, అధిరప, స్రాలతో యాప్ నిర్వాహకులు దోచేసు_్తన్నారు. రుణవాయిదాలు (ఈఎంఐ) సకాలంలో చెల్లించకుంటేఇబ్బందికర మెసేజీలు, అసభ్య పదజాలంతో దూషణలకు దిగుతారు. యాడ్లు డౌన్లోడ్ చేసుకున్న తర్వాత అతనికి వ్యక్తిగత వివరాలు యాప్లోకి అనుమతి ఇవ్వడంతో ఫొటోలు మార్ఫింగ్ చేసి సైబర్ నేరస్తుడు బ్లాక్ మెయిల్ చేయడం. ఇలా మూడు డివిజన్ల పరిధిలో ఈ తరహాలో ఆశచూపి డబ్బులు దందుకుంటూ మానసిక వేదనలకు గురిచేస్తున్న యాము చాలానే ఉన్నాయి. రుణాలు ఇస్తారు. 20 నుంచి 26 శాతం వడ్డీ వసూలు చేస్తామనితొలుతచెబుతారు. రుణం ఇచ్చేటప్పుడే అందులో పది శాతానికి పైగా ప్రానిసింగ్ పీఠా. ఇన్సూరెన్స్, జీఎస్టీ పేరుతో కోత పెడతారు. లోన్ ఇచ్చిన తర్వాత ఊహించని విధంగా వడ్డీ, ఎక్కువ డబ్బులు చెల్లించాలంటూ టార్చర్ పెడతారు. ఈ పంబ చెల్లించడం అలస్యమైతే భారీగా పెనాల్టీలు,చక్రవడ్డీలువేస్తారు.తాముచెప్పినంత చెల్లించక పోతే ఏసెంట్లు ద్వారా నరకం చూపిస్తారు. లేదంటే కాంట్రాక్లో ఉన్నవానరికి మెసేజీలతో బెదిరించడం చేస్తుండడంతో ఎవరికి తెలియక మదనపడుతున్నారు. యాప్స్వాహకులమాయమాటలు,సోషల్మీడియా ల్లోస్సింగ్లలను నమ్మి మోసపోవద్దని పోలీసులు తరచూ చెబుతునే ఉన్నా మోసాలు జరుగుతునే ఉన్నాయి. నగరానికి చెందిన ఓ వ్యక్తికి గత నెల కొద్ది రోజుల క్రితం అన్నోన్ నెంబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయంటే... బ్యాంకుల్లోకి వెళితే సవాలక్ష పత్రాలు, ప్రశ్నలు, తక్కువ వడ్డీకి లోను వస్తుందని సోషల్ మీడియాలో కనిపించే టోన్ యాప్ పై దృష్టి సారిస్తున్నారు. ఒక యాప్పు చూస్తే బాబు దితర యాప్ నిర్వాహకులకు సోషల్ మీడియాలో లోన్ల కోసం వెతుకుతున్నారని గ్రహించడమో లేదంటే ఇతర యాప్లోబోస్ తీసుకుంటే చాలు ఇక ఫోన్ల మోత మోగుతూ చివరకు ఎలాగైన లోన్లను తీసుకునేలా మాయమాటలతో బురిడీ కొట్టిస్తున్నారు. మొదట్లో బోన్ యాప్ విద్వాహకులు రూ వేల వడ్డీకిలోను ఇస్తామంటే ఎవరిని నమ్మవద్దు, బ్యాంకు లేదా ఆర్గనైజేషన్ వాళ్లు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా. రుణం ఇప్పుడు సైబర్ నేరగాళ్లు మన ఫొటోలను మార్ఫింగ్ వేసి మన ఫ్యామిలీ, ఫ్రెంచి పెడతామని బెదరిస్తే భయపడకుండా పోలీసులను



ఆశ్రయించాలి. సెల్ఫోన్ యాప్ స్టోర్లో కొత్త యాప్పు డౌన్లోడ్ చేసే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. మీ వ్యక్తిగత వివరాలను గుర్తు తెలియని వారికి ఇవ్వడం ప్రమాదకరమని జిల్లా పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు. ఈ తరహ కేసులో జిల్లా కేంద్రంతో పాటు ఆయా పోలీసు స్టేషన్లల పరిధిలో పదుల సంఖ్య సమోదవుతుండడంతోలోని యాసపై హెచ్చరికలు చేస్తున్న పెడచెవిన పెడుతుందడంతో మోసపోతున్నారని పోలీసు. వర్గాలుపేర్కొంటున్నాయి. లోన్ యాప్ లను నమ్మవద్దు. ఈ మద్యకాలంలోసైబర్నేరాలువిపరీతంగా పెరుగుతున్నాయి. బోస్తక్కువ వడ్డీకి ఇస్తామని చెప్పి సైబర్ నేరగాళ్లు మోసాలకుపాల్పడి ప్రజలను మోసం చేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. లోన్ యాప్లకు ఆకర్షితులైతే తీవ్రంగా నష్టపోతారని ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు

## గొప్ప చారిత్రాత్మక చిత్రం హరిహర వీరమల్లు

### మైపోర్స్ మహేష్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ప్రతి భారతీయుడు తప్పక చూడవలసిన చిత్రం హరిహర వీరమల్లు అని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఘనవిజయాన్ని పురస్కరించుకొని ఆదివారం మదనపల్లిలోని రవిథియేటర్ నందు హిస్టారికల్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో హరిహర వీరమల్లు సినిమా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి, బాణాసంచాలుపేల్చిశుభాకాంక్షలుతెలియజేశారు.భారతదేశ ఔన్నత్యాన్ని, సనాతన ధర్మ గొప్పతనాన్ని మొఘల్ సామ్రాజ్యంలో హిందువులపై జరిగిన దాడులు మరియు హిందువులుగా బతకాలంటే జిజియా టాక్స్ కట్టాల్సిన పరిస్థితులను కళ్లకు కట్టినట్టు చూపిస్తూ భారతదేశ సంస్కృతి గొప్పతనాన్ని ఘనంగా చాటి చెప్పేలా రూపుదిదద్దుకున్న చిత్రం హరిహర వీరమల్లు వీర యోధుడు సనాతన ధర్మ పరిరక్షుడుగా పవన్ కళ్యాణ్ వీరోచితంగా నటించారన్నారు. అద్భుతమైన భారతదేశ భక్తి మరియు సనాతన ధర్మ ఔన్నత్యాన్ని చాటిచెప్పే ఈ హరిహర వీరమల్లు చిత్రాన్ని ప్రతి భారతీయుడు చూసి నేర్చుకోవాల్సిన సినిమా, మన ఘన చరిత్రను తెలుసుకోవాల్సిన సినిమా అన్నారు.కావున ప్రతి భారతీయుడు ఈ సినిమా చూడాల్సిం దిగా మైఫోర్స్ మహేష్ కోరారు గత గురువారం విడుదలైన సినిమాకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారనికొనియాడారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మహిళ నాయకురాలు జై భవ్య,జనసేన పార్టీ సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి,సద్దిగుటిహరినాథ్,మైఫోర్స్అధ్యక్షులు ఉమేష్,తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్చార్జ్ దామోదర్,మదనపల్లి మైఫోర్స్ ఇంచార్జ నవీన్,పీలేరు మైఫోర్స్ఇంచార్జ గంగాధర్,జనసేన పార్టీ నాయకులు ప్రసాద్,రమణ, చిరంజీవి, దేవేంద్ర ,రేవంత్,నగీనా,రాజా తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు కాలవలను కాపాడండి

### మంత్రి నిమ్మలకు నారాయణరెడ్డి వినతి



**పెనగలూరు, మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ధ్వంసమైన, ఆక్రమణకు గురైన చెరువులను కాలువలను కాపాడి రైతులకు న్యాయం చేయాలని పెనగలూరు టిడిపి మండల అధ్యక్షులు నారాయణరెడ్డి నియోజకవర్గ నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆదివారం రైల్వే కోడూరు పర్యటనకు వచ్చిన ఆయనను కలిసి పెనగలూరు మండలంలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగ డూరు మండలంలో భారీగా చెరువులు కబ్జాకు గురయ్యాయని, మరికొన్ని పిచ్చి మొక్కలు ఏర్పడి అడవిని తలపిస్తున్నాయని, ఇక ఉన్న కాలువలను ఆక్రమణదారుల చేతుల్లో ఎప్పుడో రూపు రేఖలు కోల్పో యాయని ఆయన తెలియజేశారు. చెరువులు, కుంటలు, కాలువలు ఆక్రమణ పై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, ఇప్పటికే అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన సందర్భంలో అనేక చెరువులు కుంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, దీనికి తోడు ఇదే అతనుగా చెరువులను ఆక్రమించి కబ్జాదారులు కోట్ల రూపాయలకు అమ్ము కుంటున్నారని ఆయన తెలియజేశారు. పెనగలూరు మండల ప్రజల భవిష్యత్తు కోసం చెరువులు, కుంటలు, కాలువలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా సాగునీటి వనరులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## అన్నదాతల కష్టాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టవా...?

– అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఇంకెన్ని రోజులు కావాలి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి సూటిప్రశ్న



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి,రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వానికి రైతుల బాధలు ఏ మాత్రం పట్టడం లేదని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. మిర్చి,పొగాకు, మామిడి,చీనీ,పసుపు ఇలా ఏ పంటకు గిట్టుబాటు ధర లభిం చడం లేదని,అసలు కొనుగోలు చేసే వారే లేరన్నారు.పంటల బీమా ప్రీమియం పెంచారు కానీ,పంటల బీమా పథకం అమలు కావడం లేదని, ఇన్పుట్ సబ్సిడీ అందడం లేదని,యూరియా కొరత తీవ్రంగా ఉందని కాంప్లెక్స్ ఎరువుల ధరలు అమాంతంగా పెరిగిపోయాయన్నారు. అన్నాత సుఖీభవ పథకం కింద ప్రతి ఏటా ప్రతిరైతుకూ రూ.20 వేలు ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నాయని,అధికారంలోకి వచ్చి 14 నెలలైనా ఎందుకు అమలు చేయడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.డబులింజన్ సర్కార్ ట్రబులింజన్ సర్కారుగా తయారయిందని ఎద్దేవా చేశారు. టిడిపి,వైకాపా పార్టీలకు సుపరిపాలన అనే పదానికి అర్థం కూడా తెలియదని, టీడీపీ, వైకాపాలు రాష్ట్రానికి పట్టిన రాహు, కేతువులని ఆయన ధ్వజమెత్తారు.పెండింగ్ బకాయిలతో సహా అన్నదాత సుఖీభవ పథకం నిధులు వెంటనే విడుదల చేయాలి, పెంచిన రసాయన ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలి,యూరియా కొరత లేకుండా చూడాలి,కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయాలి, పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను విరమించుకోవాలని, మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి,కేంద్రంతో పోరాడి ప్రత్యేక హోదాతోపాటు విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలను చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతన్నల సంక్షేమ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సింగం రామకృష్ణా రెడ్డి స్పష్టం చేశారు.

## కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, మేజర్న్యూస్ :** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరిం చేందుకు ఈనెల 28న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam. ap. gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించ గలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులుతమఅర్జీలనుసంబంధిత గ్రామ, మండల,డివిజన్లలోఅధికారులకుఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలోసమస్యలుపరిష్కారంకానిఅర్జీదారు లేజిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరి ష్కాం వేదికకార్యక్రమానికిరాగలరని తెలిపారు.

# బడి వద్ద కంపు...ఎవరికీ పట్టదా ?

## ఎంఈఓ కార్యాలయం ఎదురుగా బీర్ బాటిళ్ల దర్శనం - నిద్రావస్థలో అధికారులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో ప్రధాన కార్యాలయాల వద్ద పేరుకుపోతున్న చెత్త వాటితో పాటు ఎంఈఓ కార్యాలయం ఎదురుగా చిన్నపిల్లల అంగనవాడి పాఠశాల ముందు ఉన్న చెత్తలు బీరు బాటల్లో దర్శనం. ఆ ప్రాంతాన్ని ఏ అధికారి కూడా మందు బాబులను అడ్డుకునే వారే లేరు సాయంత్రం ఆరు అయిందంటే చాలు మందు బాబులకు అడ్డాగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన కార్యాలయాలకు ప్రాధాన్యత ఉండవలసిన చోటు విచ్చలవిడిగా చెత్త చెదారంతో చిన్నపిల్లలు చదువుకుంటూ భోజనం తింటున్న అంగనవాడి కార్యాలయం ఎదుటే బీరు బాటలో దర్శనం పలు విధాల విమర్శలకు దారితీస్తుంది. ఎంఈఓ కార్యాలయం ఎదుటే ఇలా జరుగుతుంటే ఆ అధికారి ఏం చేస్తున్నారన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది. పత్రికల్లో వస్తే ఏమవుతుంది మేము చెప్పిందే శాసనం మేము చేసేది జరుగుతుంది రాతల్లో రాసుకుంటే ఏమవుతుందని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అదేవిధంగా వెలుగు కార్యాలయం కింద భాగాన చెత్తాచెదారంతో నిండి కంపు కొడుతున్న ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రజలకు సంబంధించిన ప్రధాన కార్యాలయాలు వద్ద ప్రజలకు కావలసిన కనీస తాగునీటి వసతి కూడా కల్పించిన పంచాయతీని కూడా ధిక్కరించి ఆ ప్రాంతంలో మూత్ర విసర్జన చేస్తున్న ఏమి పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రధాన కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రహదారి ముందు బాగానే గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ఉన్న. మరుగుదొడ్ల పక్కనే ఉన్న ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన కుళాయిలను పనికిమాలిన కార్యక్రమాలు చేసి త్రాగునీరు అందకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్న వాస్తవాన్ని అక్కడికి విచ్చేసిన ప్రజలే బయటపెట్టే పరిస్థితి నెలకొంది. ఉన్నత స్థాయి అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడరు. ప్రధాన కార్యాలయాల దుస్థితి బయట ఇలా ఉంటే లోపల ఏం జరుగుతున్నాయో ఎవరికి తెలుసు అని ప్రజలే ఆ ప్రాంతాలను చూసినవారు అంటున్నారు. వీటన్నిటిపై దృష్టి పెట్టవలసిన ఆయా కార్యాలయాలకు సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రధాన కార్యాలయాల వద్ద ఇలా ఉందన్న మాటలు ప్రజల నోటి నుండి రావడం చర్చనీయాంశంగా మారింది. ఒక మండల మెజిస్ట్రేట్ అధికారి ఆ ప్రధాన కార్యాలయాల వద్ద ఉన్న ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారనివిమర్శలుకూడావెలువెత్తుతున్నాయి. కార్యాలయాల వద్దకు వెళితే కంపు కంపు గా మారిందన్న విమర్శలు గొప్ప మంటున్నాయి. వీటన్నిటికీ కారణం ఎవరు ప్రజలు అడుగుతున్న ప్రశ్న జవాబు చెప్పేది ఎవరు? అడిగితే



బెదిరింపులు నువ్వు మమ్మల్ని అడుగు తావా నీ పరిస్థితి ఏంటని బెదిరిస్తున్నారన్న మాటలు వినపడుతున్నాయి. ఇవన్నీ ప్రజల కోసం ప్రజల బాగోగు కోసం చేయవలసిన పనులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తే దీనికి సమాధానం చెప్పేది ఎవరని ప్రజలే ప్రశ్నిస్తున్నారు. ఇకనైనాఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి మండల వ్యాప్తంగా ఉన్న ప్రధాన కార్యాలయాల వద్ద ఇటువంటి సంఘటనలు తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# కూటమి కుట్రలతోనే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు

- మిథున్ రెడ్డి అరెస్టు హేయమైన చర్య
- మద్యం వ్యవహారంలో ఎటువంటి అవినీతి జరగలేదు
- మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ పై లక్కిరెడ్డిపల్లె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన
- పెద్దిరెడ్డి కుటుంభంపై కుట్రలను తీవ్రంగా ఖండించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిశ్రీకాంత్‌రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్ పి చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యంలు




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి నేతల కుట్రలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని వైఎస్ ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకా ంత్ రెడ్డి అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ లక్కిరెడ్డిపల్లె లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి, గాలివీడు మాజీ ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపిపి లు సమర సింహా రెడ్డి,సుబ్బరాయుడు, మండలంలోని వైఎస్ఆర్ సిపి సర్పంచ్ లు,ఎంపిటిసి లు, నాయకులు, కార్యకర్తలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెద్దిరెడ్డి కుటుంభాన్ని టార్గెట్ చేసిందన్నారు. మద్యం విక్రయాలలో ఎక్కడా అవినీతి జరగకపోయినా కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ సిపి నేతలపై అక్రమ కేసులు పెడుతోందన్నారు.అక్రమ కేసులకు భయపడమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం మద్యం పాలసీని పారదర్శకంగా అమలు చేసిందన్నారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం షాపులు కొనసాగాయన్నారు. జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ లేని లిక్కర్ స్కామ్ ను సృష్టించి వైఎస్ఆర్ సిపి నేతలను లక్ష్యంగా చేసుకుని అక్రమంగా అరెస్టులు చేస్తున్నార న్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్

## రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన, వాహనాల తనిఖీలు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్, ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధరింపు ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని, రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ వాహనాలు తనిఖీలు చేపట్టారు.

## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664